తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి





# క్షతగాత్రులకు పరామర్శ

**అనంతగిరి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని బొజ్జగూడెం తండా వాసులు, బాలాజినగర్ అంగన్‌వాడీ టీచర్ ధారావత్ అంజలి, అదే గ్రామానికి చెందిన బానోతు శ్రీనివాస్ ప్రమాదానికి గురవడంతో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిరి నాగిరెడ్డి, పందిరి ఫౌండేషన్ సలహాదారులు ఎస్ఎస్ రావు, వైస్ ఎంపిపి దరావత్ రామా, బర్మావత్ రాజేష్, చంటి పలువురు క్షతగాత్రులను పరామర్శించి వైద్యులతో మాట్లాడారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సహాయం అందించాలని తాము కూడా సహకారం అందిస్తామని వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా తండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి గ్రామస్తులతో వారు చర్చించారు.

# కానిస్టేబుల్ ఎంపిక రాత పరీక్షలో బిసిలకు అన్యాయం

**కోదాడ టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

కానిస్టేబుల్ ఉద్యోగాల ఎంపిక రాత పరీక్షలో బిసి అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆ సంఘం నాయకులు ఎ. రమేష్ బుధవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. కటాఫ్ మార్కులు తగ్గింపులో అన్యాయం జరిగిందన్నారు. దీంతో అనేక మంది అభ్యర్థులు అర్హత కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాత పరీక్షను రద్దు చేసి తిరిగి పరీక్షలు నిర్వహించాలన్నారు. లేని పక్షంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు.

# పోలీస్ స్టేషన్‌లను తనిఖీ చేసిన నల్లగొండ జిల్లా కలెక్టర్

**భువనగిరి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నిక పోలింగ్ రోజున ఓటర్‌లు ఓటు హక్కు వినియోగించుకునేలా పోలింగ్ స్టేషన్‌లలో కనీస సౌకర్యాలు కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. బుధవారం మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని చౌటుప్పల్ మండలంలో రెడ్డిబాయిగ్రామంలో 22-93 పోలింగ్ స్టేషన్, పంతంగిలో 18,19,20,21 పోలింగ్ స్టేషన్‌లు తంగెళ్ళపల్లిలో 44,45,46,47,48,49 పోలింగ్ స్టేషన్‌లు, నారాయణపూర్ మండలం గుడిమల్కాపూర్ గ్రామంలో 73 పోలింగ్ స్టేషన్‌లు తనిఖీ చేశారు. పోలింగ్ సిబ్బంది బసచేసే విధంగా, ఓటర్‌లు ఓటు హక్కు వినియోగించుకునేలా కనీస సౌకర్యాలు, ఫర్నిచర్, వెబ్‌కాస్టింగ్, త్రాగునీరు, టాయిలెట్‌లు పరిశుభ్రంచేసి సిద్ధం చేయాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. నియోజకవర్గంలో 105 పోలింగ్ స్టేషన్‌లను క్రిటికల్ పోలింగ్ స్టేషన్‌లుగా గురిుంచినట్లు, ఈ పోలింగ్ స్టేషన్‌లలో వెబ్‌కాస్టింగ్‌తోపాటు మైక్రో అబ్జర్వర్‌లు నియమించినట్లు, పోలీస్‌శాఖ ద్వారా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. అలాగే పోలింగ్ స్లిప్‌ల పంపిణీపై అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ స్లిప్‌ల పంపిణీ త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఆర్‌డిఓ, తహశీల్దార్‌లు ఉన్నారు.



## వ్యాధులపై అవగాహన

**భువనగిరి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



భువనగిరి మండలం బొల్లేపల్లి గ్రామంలో జెడ్పీస్కూల్ బుధవారం అయోడిన్ లోపం వల్ల వచ్చే వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యాధికారి డాక్టర్ రవీంద్రాని, హెల్త్ సూపర్‌వైజర్ ప్రఫుల్లదేవి, సురేష్‌కుమార్‌లు విద్యార్థులకు వివరించారు. జాతీయ అయోడిన్ లోపం నివారణ కార్యక్రమంలో భాగంగా వారం రోజులపాటు అయోడిన్ వాడకం మరియు అయోడిన్ లోపంవల్ల వచ్చే రుగ్మతలు, వ్యాధులపై పూర్తి అవగాహన కల్పించనున్నా మని తెలిపారు. అలాగే గిరిజన సంక్షేమ హాస్టల్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఓసి చెక్కు అందజేత

**మోటాకొండూర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పసునూరి నరేశ్ అనారోగ్యంతో బాధపడతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నందున ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరైన 2లక్షల యాభైవేల రూపాయల చెక్కును ఉమ్మడి నల్లగొండజిల్లా డిసిసిబి ఛైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి చేతులమీదుగా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పల్లా వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి ఎల్లందుల మహేశ్, మండల యూత్ అధ్యక్షులు బీస కృష్ణంరాజు, తెరాస విద్యార్థి విభాగం ఆలేరు నియోజకవర్గ కార్యదర్శి పస్నూరు భరత్, సునీల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలి

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 26ః**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని పల్‌రెడ్డి పౌండేషన్ నిర్వహాకులు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం అనుముల మండలం పాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని 4వ తరగతి విద్యార్థులకు గురుకుల పాఠశాల శిక్షణ కొరకు మెటీరియల్స్‌ను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ నాల్గవ తరగతి విద్యార్థులకు ట్యూటర్‌ని, పార్ట్ టైం శిక్షకులను కూడా ఇస్తామని విద్యార్థులు దీనిని ఉపయోగించుకోవాలన్నారు. నియోజకవర్గంలో 120 వరకు శిక్షకులను పల్‌రెడ్డి పౌండేషన్ ద్వారా నియమించి గురుకుల విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు పేపర్ ప్రాక్టీస్ బుక్లెట్స్‌లను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు సోమగాని శ్రీనివాస్, వెంకన్న, పాఠశాల చైర్మన్ మామిడి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## 60 గొర్రెలను దొంగిలించిన గుర్తుతెలియని వ్యక్తులు

**భువనగిరి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** భువనగిరి మండల పరిధిలోని రాయగిరి గ్రామంలో గల రైతు మల్లెమైన ఐలయ్య తండ్రి మల్లయ్యకు చెందిన 60 గొర్రెలను మంగళవారం రాత్రి 2గంటల ప్రాంతంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకెళ్ళారని వాటి విలువ సుమారు 4లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. భువనగిరి రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రైతును ఆదుకోవాలని యువజన సంఘాల సమితి జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాస్, మేకల బాల్‌నర్సింహ్మా యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు.

## పనులను సత్వరమే పూర్తిచేయాలి

**భువనగిరి, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



మున్సిపాల్టీలో వివిధ స్కీములకింద నడుస్తున్న పనులను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి మునిసిపల్ మున్సిపల్ కమీషనర్‌ను, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ హాలులో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మున్సిపల్ కమీషనర్లు, ఇంజనీర్లతో టియుఎఫ్ ఐడిసి, అమృత్2.0, ఐవిఎన్ఎ ఏసి, వైకుంఠధామాల నిర్మాణాలపై సమీక్షించారు. వివిధ స్కీముల క్రింద నడుస్తున్నటువంటి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్లు తెలంగాణ క్రీడాప్రాంగణాల కొరకు స్థలాలను గుర్తించాలని, పట్టణ ప్రకృతి వనాలను, అవెన్యూ ప్లాంటేషన్‌ను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. జంతు సంరక్షణ కేంద్రాల కొరకు స్థలాలు గుర్తించాలని సూచించారు. టిఎస్‌బి పాస్ క్రింద వచ్చిన దరఖాస్తులన్నింటిని కూడా గడువులోపు అనుమతులను జారీ చేయాలని, ఆస్తిపన్ను వసూళ్ళను నూటికి నూరుశాతం వసూళ్ళు చేసేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటుచేయాలని, ప్రతిరోజు బిల్‌కలెక్టర్లతో సమీక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, పబ్లిక్ హెల్త్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజనీర్ మనోహర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో నిత్య మహా రుద్రాభిషేకం

**కేతేపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఇనుపాముల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా బుధవారం నిత్య మహా రుద్రాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు వావిలాల వేణుశర్మ ఎంతో నిష్టతో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కానుగు యాదగిరిగౌడ్, సర్పంచ్ జాల వెంకటరెడ్డి, ధర్మకర్తలు, భక్తులు శేషగోని వెంకన్నగౌడ్ దంపతులు, గడ్డం భాస్కర్‌రెడ్డి దంపతులు, వాసా రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## మునగాలను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దాలి

**మునగాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**




స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. పలువురు సభ్యులు సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు నిండి గణపవరం, తాడ్వాయి వాగులు అలుగు పోసినందున రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుందని, బ్రిడ్జిల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు కోరారు. ఎక్కడ కాజ్‌వేలు అవసరమో అధికారులు గుర్తించి నిర్మాణానికి నిధులు మంజూరు చేసేలా చూడాలన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కెపాసిటిని పెంచాలన్నారు. కొంత మందికి పెన్షన్లు మంజూరు కానందున పరిశీలించాలన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్లు తరుచుగా లీకవడంతో మరమ్మత్తులు జరిపించే భాధ్యత గ్రామపంచాయితీపై పడుతున్న నేపథ్యంలో అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సంబంధిత అధికారులే మిషన్ భగీరథకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ముందుకు రావాలన్నారు. పలు శాఖల అధికారులు నివేదికలు చదివి వినిపించారు. ఎంపిపి యలకా బిందు నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ మునగాలను ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. దెబ్బతిన్న ఆర్‌అండ్‌బి రోడ్లను మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ

**నడిగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని రత్నవరం గ్రామంలో జిఎస్‌సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని గౌడ సంఘం నాయకులు బుధవారం ఆవిష్కరించారు. ఫౌండేషన్ చైర్మన్ గుండు వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ తన తల్లిదండ్రులైన నారాయణ చుక్కమ్మల జ్ఞాపకార్థం విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. శంఖుస్థాపన చేసిన అనంతరం కొద్ది రోజుల్లోనే విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగిందన్నారు. సర్వాయి పాపన్న ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు పుట్టా రమేష్, రాజేష్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమణ, కొండా సైదయ్య, ఉపేందర్‌గౌడ్, సర్పంచ్‌లు మొక్కా లక్ష్మీవీణ బిక్షపతి, వట్టికూటి చంద్రయ్య, ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నాయకులు కాసాని శ్రీనివాసరావు, , ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చందక్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

**బీబీనగర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామ పరిధిలోగల చందక్ లేబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమలో బుధవారం ఉదయం 10గంటల సమయంలో ప్రమాదవశాత్తు మంటలు ఎగిసిపడిన సంఘటన చోటుచేసుకుంది. కార్మికులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పరిశ్రమలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతో కార్మికులు భయాందోళనతో బయటికి వచ్చారు. మంటల పెద్ద ఎత్తున ఎగిసిపడడంతో విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకురావడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కాగా గ్రామస్థులు సంఘటనా స్థలంలో ధర్నాకు దిగారు. ప్రజలకు హానిచేసే పరిశ్రమను వెంటనే మూసివేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, రసాయన పరిశ్రమవల్ల ఈ ప్రాంతమంతా కలుషితమైనదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే పరిశ్రమలు మూసివేయాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఆపేది లేదని భీషించి కూర్చున్నారు. సంఘటన స్థలాని ్ని స్థానిక తహసీల్దార్ అశోక్‌రెడ్డి, అగ్నిమాపక జిల్లా అధికారి జయకృష్ణ, ఉపజిల్లా అధికారి అశోక్‌రెడ్డి, సిఐ వెంకటయ్య, ఎస్ఐ సైదులు సంఘటనా స్థలాన్ని సందర్శించారు.

# తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత

**వలిగొండ, అక్టోబర్ 26 ప్రభాతవార్త :**



పెండింగ్‌లోఉన్న బోధనా , ఉపకార వేతన రుసుములను సత్వరమే విడుదల చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేశ్ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లంకి మహేశ్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బోధనా, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని, ఇటీవల ఇంజనీరింగ్ ఫీజులను పెంచుతూ విడుదల చేసిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, ఇంజనీరింగ్, పిజి, ఇతర వృత్తివిద్యా కోర్సులకు సంబంధించిన విద్యార్థుల ఫీజు బకాయిలు, బోధనా, ఉపకార వేతనాలను చెల్లించడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ విద్యార్థులకు అన్యాయం చేస్తుందని అన్నారు. ఇంజనీరింగ్ ఫీజులను పెంచుతూ తీసుకువచ్చిన జివో37ను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ వ్యతిరేకిస్తుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమార్, పాక మహేశ్, బైకాని గణేశ్, జిట్టబోయిన మహేష్, తుమ్మలగూడెం జస్వంత్, పురుషోత్తం, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## తెగుళ్లు సోకిన వరి పొలాలను పరిశీలించిన జెడిఎ

**నడిగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



వాతావరణంలో మార్పు ఫలితంగా వరి పైర్లకు తెగుళ్లు సోకాయని, వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను జిల్లా వ్యవసాయశాఖ అధికారి బి. రామారావునాయక్ తెలియజేశారు. మండలంలోని రామాపురం గ్రామంలో తెగుళ్ళు సోకిన వరి పైర్లను బుధవారం ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడారు. సెప్టెంబర్ నెలాఖరు వరకు తీవ్రంగా కురిసిన అధిక వర్షాలకు, ఒక్కసారిగా పెరిగిన పగటి ఉష్ణోగ్రతలు, పడిపోయిన రాత్రి ఉష్ణోగ్రతల ఫలితంగా వరి పైర్లకు తాటాకు తెగులు, సోకినందున నివారణ చర్యలు తెలిపారు. ఆకుమచ్చ తెగులు అదును దాటిన తరువాత వరి పొలాల్లో అగ్గి తెగులు సోకడం ఆయన గుర్తించారు. పొలాలు ఈనే దశ, గింజ పోసుకునే దశలో ఉన్న కారణంగా ఎలాంటి మందులు పిచికారీ చేయాలన్నా వ్యవసాయశాఖ అధికారుల సూచనలను తీసుకుని పిచికారీ చేయాలన్నారు. రైతులు విచక్షణా రహితంగా మందులు పిచికారీ చేస్తుండడంతో ఆర్థిక నష్టం జరగడంతో పాటు దిగుబడులు తగ్గుతాయన్నారు. తెగుళ్ల నివారణకు ఏ మందులు పిచికారీ చేయాలో రైతులకు సూచించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిఎ తంగెళ్ల వాసు, ఎవో రాజగోపాల్‌రావు, ఎఈవో పిచ్చయ్య, రైతులు బూతుకూరి వెంకటరెడ్డి, కోటిరెడ్డి, మారిశెట్టి నర్సింహారావు, బసివిరెడ్డి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆకాశ దీపోత్సవం

**నడిగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త** కార్తీక మాసాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ కోదండరామస్వామి ఆలయంలో ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని బుధవారం రాత్రి ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. నెల రోజుల పాటు దీపోత్సవ కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించనున్నారు. భక్తులు ఆలయాన్ని సందర్శించి దీపాలను వెలిగించుకున్నారు. ఆకాశ దీపోత్సవానికి ఏర్పాటు చేసిన పాత్రలో నూనె వేసి భగవంతుడిని వేడుకున్నారు. కార్తీక మాసం ఎంతో పవిత్రమైనందున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ఎంతో నిష్టతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమం ముగిసింది. మండలంలోని రత్నవరం, వేణుగోపాలపురం, కరివిరాల, శ్రీరంగాపురం తదితర గ్రామాల్లోని వివిధ ఆలయాల్లో కార్తీక మాస వేడుకలు ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు.

## ఘనంగా కార్తీక మాసోత్సవాలు ఆరంభం

**మేళ్ళచెరువు అక్టోబర్ 26 ప్రభాతవార్త**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో, శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయంలో, శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో బుధవారం పరమ పవిత్ర కార్తీకమాస ఉత్సవాలు, ఆకాశ దీపోత్సవాలు అత్యంత ఘనంగా ఆరంభమయ్యాయి. మహన్యాస పూర్వక రుద్రాభిషే కములు, పంచామృతాభిషేకములు, దీపోత్సవములు, హారతులు, గుడిసేవలు, భజనలు, అన న్నప్రసాద వితరణ, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాలలో, అన్ని ఆలయాలలో కార్తీక మాసోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయా ్యయి. ఈ కార్యక్రమాలలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, సరస్వతి, కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, నర్సింహారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, రాధాకృష్ణమూర్తిశర్మ, విష్ణువర్ధనశర్మ, ధనుంజయశర్మ, నరగిరినాధుని నర్సింహాచార్యులు, భారీ సంఖ్యలో భకు ్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీకి పోస్ట్‌కార్డ్ రాసిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 26ః**



చేనేత కార్మికుల సమస్యలను ప్రధాన మంత్రి దృష్టికి తీసుకొచ్చేందుకు లక్షలాదిగా ఉత్తరాలు రాయాలని మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ బుధవారం ప్రధాని మోదీకి పోస్ట్‌కార్డ్‌ను రాశారు. చేనేత ఉత్పత్తులపై జీఎస్టీని వెంటనే రద్దు చేయాలని పోస్ట్‌కార్డ్‌లో పేర్కొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన కార్తీక మాస పూజలు

**హుజూర్‌నగర్‌టౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త**



పట్టణంలో వేంచేసియున్న శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక మాస పూజలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం గోపూజ, గణపతి పూజ, పుణ్యాహవాచనము, రుతి ్వగ్వరణము, దీక్షాధారణ, పంచగవ్యప్రాసన, మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు ఆలయ అర్చకులు రెంటాల సతీష్‌శర్మ, దేవులపల్లి సుబ్రహ్మణ్యశర్మలచే నిర్వహించబడినవి. అనంతరం తీర్థప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం 6.30 గంటలకు ఆకాశదీపం, అమ్మవారికి అర్చనలు నిర్వహించారు. అనంతరం శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి వారికి రూ.18 వేల విలువ గల ఇత్తడి మకర తోరణమును పట్టణానికి చెందిన చిట్టిప్రోలు నాగేశ్వరరావు విజయశ్రీ దంపతులు బహుకరించారు. ఈ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ కీతా మల్లికార్జున్‌రావు దంపతులు, కార్యనిర్వహణాధికారి గుజ్జుల కొండారెడ్డి, ధర్మకర్తలు కంచర్ల శ్రీనివాసరెడ్డి, వంకాయల పద్మావతి, శ్రీనివాస్, కోటా సూర్యప్రకాశరావు, చిన్నం సురేష్, కోటేశ్వరరావు, నర్సింహారావు, మల్లికార్జున్, అశోక్ పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యార్థులకు వ్యాస రచన పోటీలు

**హుజూర్‌నగర్ అక్టోబర్ 26 ప్రభాతవార్త**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌లో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ లింగారెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రధానాచార్యులు ఎం.భీమార్జునరెడ్డి మాట్లాడుతూ దేశం లోపల పోలీస్‌ల సేవలు, దేశ సరిహద్దుల్లో సైనికుల సేవలు వెలకట్టలేనిదని కొనియాడారు. ఈ కార యక్రమంలో పోలీస్ సిబ్బంది ఎన్.ఎస్.ఎం కార్య క్రమ అధికారులు శ్రీనివాసరావు, డా.డి.నరేష్, వైస్ ప్రిన్సిపాల్ డా.అప్పారావు, విద్యార్థినీ, విద్యార్థులు, అధ్యా పకులు, అధ్యాపకేతర సిబ ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన సంబరాలు

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త**



నేరేడుచర్ల టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షురాలు, వైస్ చైర్‌పర్సన్ చల్లా శ్రీలతరెడ్డి జన్మదిన సంబరాలను నేరేడుచర్లలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కూడలి వద్ద టిఆర్ఎస్ పట్టణ కమిటి తరపున పట్టణ టిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చిత్తలూరి సైదులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షామియానాలో పూలమాలలతో, బెలూన్లతో అలంకరించిన వేదికపై చల్లా శ్రీలతారెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, మత్స్య సహకార సంఘం చైర్మన్ యామిని వీరయ్య, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు ఎస్‌కె.బాషా, తాళ్లూరి సాయి, మాజీ సర్పంచ్‌లు కొణతం సత్యనారాయణరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పిడమర్తి రాజు, అప్సర్, నాగండ్ల శ్రీధర్, వల్లంశెట్ల రమేష్‌బాబు, భరత్, సుందరయ్య, రాములు, మల్లయ్య, యాదగిరి, కరీముల్లా, జెట్టి వెంకన్న, కాశీనాధ్, ఇంజమూరి శ్రీను, హరిబాబు, సైదులు, రాంరెడ్డి, బుడిగె చంద్రయ్య, నక్క గిరిబాబు, కొమర్రాజు నరేష్, కొమర్రాజు వెంకట్, రూపాని ఉదయ్, నాగయ్య, సైదా, జానీ, శ్రీకాంత్, అనిల్, ఝాన్సీ, ఖైరున్‌బీ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కళాకారుడు మృతి

**మేళ్ళచెరువు అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మండలకేంద్రమైన మేళ్ళచెరువులో రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు పొందిన కళాకారుడు కర్నాటి చిన్నపరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. అంతిమ యాత్ర కార్య క్రమాలలో జిల్లా కళాకారుల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు ధర్మారి వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, జనిగ వెంకటేశ్వర్లు, పోశం వెంకటరెడ్డి, జయశంకర్, గురుబ్రహ్మాచారితో పాటు అనేక మంది మండలాల కళాకారుల సంఘ బాధ్యులు, పెద్ద సంఖ్యలో కళాకారులు, బంధుమిత్రులు పాల్గొని చిన్నపరెడ్డికి నివాళులర్పించారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి ఎస్సై ముత్తయ్య

**నాగారం అక్టోబర్ 26 ప్రభాతవార్త** నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నాగారం ఎస్సై ముత్తయ్య అన్నారు. మంగళవారం నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో మాట్లాడుతూ నేటి హైటెక్ యుగంలో సైబర్ నేరాలు అధికమయ్యాయి అని వాటిపై సామాన్య ప్రజలు తప్పక అవగాహన కలిగి ఉండాలని అన్నారు. గుర్తు తెలియని నెంబర్ నుంచి ఫోన్ చేసి ప్రైజ్ మనీ గెలుచుకున్నారని సెల్ ఫోన్ లాంటి వస్తువులు లక్కీ డ్రా ద్వారా మీరు గెలుచుకున్నారని చెప్పి మొబైల్ కు ఓటిపి వస్తుందని తిరిగి ఓటిపి చెప్పినట్లయితే మీ గిఫ్ట్ మీకు పంపిస్తామని మాయమాటలు చెప్పి ఓటిపి ద్వారా అకౌంట్ హ్యాక్ చేసి డబ్బులు కాజేస్తున్నరని అలాంటి మోసపూరిత ఫోన్ కాల్లను నమ్మవద్దని సూచించారు. ఈ మధ్యకాలంలో జిల్లా అధికారులు, స్థానిక సీఐ ఎస్ఐ పేర్లతో ఫోన్ చేసి ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించామని సైబర్ నేరగాన్లు కోరుతున్నారని అటువంటి వారిని నమ్మవద్దని అలాంటి ఫోన్ వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమిందార్ వెంకటయ్య కానిస్టేబుల్స్ నాగరాజు రమేష్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు వెంకట్ నారాయణ గోవర్ధన్ నాగమణి జ్యోతి శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాప్రతినిధుల పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని తీర్మానం

**నాగారం అక్టోబర్ 26 ప్రభాతవార్త**



నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధుల పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని గ్రామ సర్పంచ్ గట్టు నరసింహారావు ఆధ్వర్య ంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మంగళవారం తీర్మానం చేసినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో గ్రామ స్థాయి ఎన్నికల్లో పోటీ చేయాలంటే వారి పిల్లలు తప్పక ప్రభుత్వ పాఠశాలలో చదివి ఉండాలని తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఒక్కరూ పంచాయతీ తీర్మానానికి లోబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎర్ర నరేష్ వార్డు సభ్యులు కల్లెట్లపల్లి రమేష్ జూలూరు జనార్ధన్ సోమారపు సంధ్య బుసిగంపల స్వప్న బెల్లంకొండ శారద కడారి పద్మయ్య భాష కార్ల ఉపేంద్ర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సభకు తరలి వెళ్లిన యాదవ సంఘం నాయకులు

**నాగారం అక్టోబర్ 26 ప్రభాతవార్త**



హైదరాబాద్ మన్నెగూడ లో జరిగే యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళన సభకు నాగారం మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి యాదవ సంఘం నాయకులు మంగళవారం అధిక సంఖ్యలో తరలి వెళ్ళినారు. సభకు తరలి వెళ్ళిన వారిలో కన్నెబోయిన వెంకట బిక్షం కన్నెబోయిన అంజయ్య కన్నెబోయిన భద్రయ్య వంగూరి అంజయ్య సంజీవ లింగమల్లు గంట మహేందర్ బొల్లం నరసయ్య లింగయ్య లింగమల్లు బక్కయ్య సురేష్ వెంకన్న తదితరులు ఉన్నారు.

# అమర పోలీసుల సేవలు మరువలేనివి

**ఎస్సై డానియల్ కుమార్**

**తుంగతుర్తి అక్టోబర్ 26 ప్రభాతవార్త**



శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని తుంగతుర్తి ఎస్ఐ డానియల్ కుమార్ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాల ఎన్ ఎస్ ఎస్, ఎన్ సిసి విద్యార్థుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ డానియల్ కుమార్ మాట్లాడుతూ... దేశ రక్షణకు సైనికులు, సమాజ రక్షణకు పోలీసులు కీలకంగా పనిచేస్తున్నారని అన్నారు. నేడు సమసమాజ స్థాపనకు, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య, నరేష్,పోలీస్ సిబ్బంది గోపి నాయక్, సుధాకర్, దీపక్ రెడ్డి, మధు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు మారువలేనివి ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్

**పెన్ పహాడ్ అక్టోబర్ 26 ప్రభాతవార్త:**




పోలీస్ అమరవీరుల త్యాగాలు మారువలేనివని ఎస్సై బత్తిని శ్రీకాంత్ గౌడ్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీస్ అమరవీరుల దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించి, అనంతరం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ఓపెన్ హౌసింగ్, స్టేషన్ ఫంక్షనింగ్, విహెచ్ఎఫ్ సెట్ లపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలేరు నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా కమ్మంపల్లి శ్రీరాములు

**ఆలేరు టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ఆలేరు నగర పురపాలక 6 వార్డు బహదూర్‌పేటకు చెందిన కమ్మంపల్లి శ్రీరాములుకు బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గం ఉపాధ్యక్షులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , ఆలేరు నియోజకవర్గం బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు పెరపు రాములు బుధవారం హైదరాబాద్ తన నివాసం లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతూ, బీసీ సంక్షేమ సంఘంను ఆలేరు నియోజకవర్గంలో మరింత బలోపేతంకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో పెరపు సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

# చేనేత వస్త్రాలపై విధించిన జీఎస్టీ ఎత్తివేయాలి

**ఆలేరు టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**




దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అన్ని కుల వృత్తుల ప్రోత్సహిస్తూ వారి అభివృద్ధికి పాటుపడుతున్న ఏకైక ప్ర బుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వమని డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం చేనేత సహకార సంఘం కార్యదర్శి ఎలాగందుల రామ బుషి అధ్యర్యంలో, ఆలేరు మాజి సర్పంచ్ చింతకింది మురళి అధ్యక్షతన, జరిగిన కొండా లక్ష్మణ్ బాపూజీ ఆవరణంలో చేనేతలపై వస్తలపై విధించిన జిఎస్టిని కేంద్ర ప్రబుత్వం ఎత్తివేయాలని పోస్ట్ కార్డు ద్వారా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి డిమాండ్ చేస్తూ, ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా గొంగిడి మహేందర్ రెడ్డి హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ. చేనేత వస్త్రాలపై జీఎస్టీ దుర్మార్గమైన చర్య అని దుయ్యబట్టారు. నేతన్నల కుటుంబాలకు చేయూతగా నిలిచిన ఘనత రాష్ట్రంలో సీఎం కేసీఆర్ కి దక్కుతుందని, చేనేతల తలరాతలు మార్చి, చేనేతల పక్షాన నిలిచింది టిఆర్ఎస్ ప్రభుత్వం అని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ అనునిత్యం పద్మశాలి కుటుంబాలకు అండగా ఉంటూ 5 లక్ష ల రూపాయలు చేనేత బీమా అందజేస్తున్న ఘనత సీఎం కెసిఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ మోరిగాడి మాధవి వెంకటేష్, కౌన్సిలర్ బేతి రాములు, జిల్లా గ్రంధాలయం డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మాజి ఇంచార్జి సర్పంచ్ దాసి సంతోష్,పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్,దాసి శంకర్, చింతకింది సిద్దులు,గుజ్జ అశోక్,చింతకింది వెంకటేష్, జ్ఞాన వర్ధన్, బోట్ల చంద్రశేఖర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

# భోదనా పద్ధతుల పరిశీలన

**నడిగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మండలంలోని రామాపురం గ్రామంలోని ప్రాధమిక, ఉన్నత పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా బుధవారం భోదనా పద్ధతులను పరిశీలించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఎం. శోభన్‌బాబు తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్టులను చదవడం, రాయడంలో విద్యార్థుల నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. గణితంలో కూడికలు, తీసివేతలు, గుణకారం, భాగహారాలు విద్యార్థులందరికీ రావాలన్నారు. పలు సూచనలు చేశారు. సిలబస్‌ను సకాలంలో పూర్తి చేయాలన్నారు. గ్రంధాలయ పుస్తకాలను విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ నర్సింహారావు, గురుస్వామి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**నడిగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**




స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్ఐ ఎం. ఏడుకొండలు మాట్లాడుతూ సైబర్ నేరాల విషయంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు వినియోగించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు హెల్ప్‌లైన్ నెంబర్‌కు సమాచారం అందించి మోసపోకుండా చూసుకోవాలన్నారు. సైబర్ నేరాలను అరికట్టే విషయంలో యువత చైతన్యవంతులు కావాలన్నారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ ం. సోమయ్య, లెక్చరర్ శ్రీధర్, ఎఎస్ఐ జగన్నాధం, హెడ్‌కానిస్టేబుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ జెండా ఎగరడం ఖాయం

**ఆలేరు టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మునుగోడు ఉప ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు వస్పరి మల్లేశం అన్నారు. బుధవారం స్థానిక విలేకరి తో మాట్లాడుతూ, తెరాస హయాంలో అన్ని కులాలకు, కులాల వారీగా ప్రాధాన్యత ఇస్తుందని,. మోడీ ప్రభుత్వం పేద మధ్యతరగతి కుటుంబాలను నడ్డి విరిస్తున్నాయని, కమలం గుర్తుకు ఓటు వేస్తే వ్యవసాయ రైతుల మోటార్ లకు మీటర్లు బిగించినట్లే అని తెలిపారు.తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ సెక్రటరీ జెనరల్ కుండే సంపత్, కార్యవర్గ సభ్యులు దింతుల ఎల్లేష్, సాంబిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వారోత్సవాల బాగంగా సైకిల్ ర్యాలీ

**నల్లగొండ అర్బన్ అక్టోబర్ 26( ప్రభాత వార్త)**



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల కార్యక్రమంలో బాగంగా బుధవారం జిల్లా యస్.పి రెమా రాజేశ్వరి ఆదేశాల మేరకు అమరవీరుల త్యాగాలను, స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి చర్లపల్లి బైపాస్ వరకు 12 బెటాలియన్ సిబ్బంది జిల్లా పోలీస్ సిబ్బంది సంయుక్తంగా సైకిల్ ర్యాలీ నిర్వహిం చి,దేవరకొం డ డిఎస్పీ కార్యాలయం, మిర్యాలగూడ 2 టౌన్ పోలీస్ స్టేషన్, నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్ లలో జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ పాఠశాలల విద్యార్థిని,విద్యార్థులకు పోలీస్ సిబ్బంది నిర్వహించే విధులు, విది నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు,బాంబ్ డిటెక్టర్ పరికరాలు, పోలీస్ డాగ్స్ వాటి పనీతీరును గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డి.యస్.పి సురేష్ కుమార్,ఆర్. ఐ లు హరిబాబు,శ్రీనివాస్,సంతోష్,యస్. ఐ రాజశేఖరరెడ్డి, ఆర్.యస్. ఐ లు కళ్యాణ్ రాజ్, రాజీవ్, అఖిల్, రాహుల్, సాయిరాం, మమత, సిబ్బంది, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

**తిరుమలగిరి అక్టోబర్ 26 ప్రభాతవార్త**



లయన్ స్క్లబ్ ఆధ్వర్యంలో మండలకేం ద్రంలోని జిల్ల పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థినీ విద్యార్థులకు పరీక్షపా ్యడ్ లు, పెన్నులు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రంగౌడ్ మాట్లాడుతూ దాత మందడి పద్మారెడ్డి విద్యార్థులకు ప్యాడ్‌లు, పెన్నులు సాయంత్రం బిస్కట్ల తో పాటు 10వ తరగతి ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు అందించడం అభినందనీయమని ఆయన అన్నారుఈ కార్య క్రమంలో లయన్ స్క్లబ్ ప్రధాన కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి సురేష్‌కుమార్, సభ్యులు ఇమ్మడి వెంకటేశ్వర్లు, కృష్ణమాచారి, నర్సయ్య, లక్ష్మణ్, నాగరాజు, రవీందర్, దాత పద్మరెడ్డి, విద్యార్థులు పాల్గొనా ్నరు.

## జర్నలిస్టులకు సహాయం అందించండి

**నేరేడుచర్లరూరల్ అక్టోబర్ 26 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్రంలో వివిధ పత్రికలలో పని చేస్తున్న జర్నలిస్టులకు సహాయం అందించాలని జర్నలిస్టుల సంఘంరాష్ట్ర నాయకులు దొంతిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, తడకమళ్ల నర్సింహాస్వామి, అలకా సైదిరెడ్డి, ఈగా శ్రీనివాసరావులుప్రభుత్వాన్ని కోరుతున్నారు. జర్నలిస్టులు అనారోగా ్యనికి గురై ఆర్థికంగా ఇబ ్బందులు పడుతున్న వారికి జర్నలిస్ ్టల సంక్షేమ సంఘం చైర్మన్ అల్లం నారాయణ దృష్టి సారించి ప్రభుత్వంతో సంప్రదించి సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు. జర్నలిస్టుల హెల్త్‌కార్డు వైద్యం చేయించుకోవడానికి ఉపయోగపడటం లేదు కాబట్టి జర్నలిస్టుల సంఘం నుండి అనారోగ్యానికి గురైన జర ్నలిస్టులకు గతంలో మాదిరిగా సహాయం అందించాలని రా ష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర మంత్రి కెటిఆర్, జర్నలిస్టుల సంఘం చైర్మన్ అల్లం నారాయణ దృష్టి సారించాలనికోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టుల సంఘం నాయకులు మానుకొండ రాంరెడ్డి, పారేపల్లి సుధీర్, వీరయ్య, యుగంధర్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహ స్వామి నిత్య కళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలు విడుదల చేయాలని ధర్నా

**నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 26 ప్రభాతవార్త**

పెండింగ్‌లో ఉన్న బోధన, ఉపకార వేతనాల రుసుములను తక్షణమే విడుదల చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య ఆధ్వర్యంలో నేరేడుచర్ల తహసిల్దార్ కార్యాలయం ముందు బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉపకార వేతనాలు సుమారు రూ.2,500 కోట్లు బకాయిలు ఉన్నాయని, తక్షణమే విడుదల చేయాలని ఇటీవ ల ఇంజనీరింగ్ కళాశాలలకు ఫీజులు పెంచుతూ విడుదల చేసిన జివో.ఎంఎస్.నెం.37ను ఉపసంహరించుకోవాలని కోరారు. ప్రభుత్వం ఉపకార వేతనాలు చెల్లించకపోవడంతో తెలంగాణవ్యాప్తంగా విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంకం రమేష్, చిలకరాజు రాహుల్, ని మ్మల గణేష్, చారుగుండ్ల గోపి, దిలీప్, గాజుల నరేష్, లాలయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొనగా అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

## హోటళ్లపై మున్సిపల్ అధికారుల దాడులు

**కోదాడ రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం పురపాలక సంఘ పరిధిలోని రెస్టారెంట్లు, హోటళ్లలో బుధవారం పురపాల క సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. అపరిశు భ్ర వాతావరణం ఉన్నటువంటి పరిసరాలు, నిల్వ ఉన్న చికెన్, బిర్యానీలో వాడు రంగులు పాడై ఉన్న వాటిని గుర్తించారు. వీటిని వినియోగిస్తున్నందున విజయవాడ రోడ్డులోని చౌదరి దాబాలు రెండు, ప్రిన్స్ హోటల్, లక్కీ దాబాలకు ఒక్కొక్క హోటల్‌కు రూ. 5 వేల చొప్పున, భాను హోటల్, హైద్రాబాద్ బిర్యానీ హోటల్‌లకు రూ. 2 వేల చొప్పున మొత్తం రూ. 24 వేలు జరిమానాలు విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని హోటల్ యజమానులందరూ నియమ నిబంధనల మేరకు హోటళ్లను శుభ్రంగా ఉంచాలని, తాజా చికెన్, నిల్వ లేని ఇతర వస్తువులను ఉపయోగించాలన్నారు. నిబంధనలు పాటించని హోటళ్లపై తనిఖీలు నిర్వహించి జరిమానాలు విధించడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ యాదగిరి, సీనియర్ అసిస్టెంట్ రాజయ్య, హెల్త్ అసిస్టెంట్ రవితేజ, జవాన్లు సైదులు, రమేష్, మాధవరావు, కిరణ్, పుల్లయ్య, నవీన్, జగదీష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు

**మునగాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎల్‌పి నాగబాబు తండ్రి గురవయ్య ఈ నెల 22న మృతి చెందడంతో బుధవారం మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు తొగరు రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, నాయకులు దొంగరి శ్రీనివాస్, ఎల్‌పి రామయ్యలు గురవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్ మాట్లాడుతూ నాగబాబు తండ్రి గురవయ్య మండల ప్రజలందరికీ సుపరిచితులేనన్నారు. మొదటి నుండి కష్టపడే తత్వం ఉండి తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు పొందిన గురవయ్య మృతి చెందడం భాదాకరమన్నారు. వారి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ తరపున ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.

# అన్నదానానికి దాతల విరాళం

**మునగాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని శ్రీ హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించనున్న 48 రోజుల పాటు అన్నదాన కార్యక్రమానికి జడ్పీటీసి నల్లపాటి ప్రమీలా శ్రీనివాసరావు దంపతులు రూ. 41 వేలు విరాళంగా అందజేశారు. కుంచం హరికృష్ణ సంధ్య దంపతులు ఇస్తరాకులు, శ్రీ లక్ష్మి చికెన్ సెంటర్ నిర్వాహకులు కృష్ణారెడ్డి బ్రదర్స్ రూ. 21 వేలు, మండవ నాగేశ్వరరావు రోజు వారీగా తాగు నీరుకు అయ్యే ఖర్చును విరాళంగా అందజేయనున్నట్లు తెలిపారు. బుధవారం ఆలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ఉప్పల శ్రీనివాసరెడ్డి పద్మ దంపతులు 50 కెజిల బియ్యం, ఇందుపల్లి వాస్తవ్యులు 50 కెజిల మిరపకాయలు, బోనాల వెంకటప్పయ్య 25 కెజిల బియ్యం, మేకల కృష్ణయ్య వెంకటమ్మ దంపతులు 25 కెజిల బియ్యం విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులకు ఫిర్యాధు చేసిన వేమూరి

**మునగాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త** మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూర్తి సత్యనారాయణ మెడికల్ మాఫియాపై బుధవారం మంత్రులు కెటిఆర్, హరీష్‌రావులకు ట్విట్టర్ ద్వారా ఫిర్యాధు చేశారు. ఈ సందర్భంగా వేమూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఇటీవల నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యం, అనుభవం లేని డాక్టర్లు, కనీస సౌకర్యాలు లేకుండా వైద్యం పేరుతో దందా చేస్తూ నిండు ప్రాణాలను బలి తీసుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే మెడికల్ మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. ఇటీవల కాలంలో తన తల్లి ఇదే తరహా మెడికల్ మాఫియా దందా కారణంగా అకస్మాత్తుగా కను ్నమూశారని, ఇందుకు హాస్పిటల్ యాజమాన్యం, అనుభవం లేని డాక్టర్‌ల నిర్వాహకమేనని జిల్లా అధికారులకు ఫిర్యాధు చేసినా ఫలితం లేదన్నారు. ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని, ఇలాంటి హాస్పిటల్ యాజమాన్యాలపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఫిర్యాధులో పేర్కొన్నారు.

## నేడు జరిగే మహాసభలను విజయవంతం చేయాలి

**మునగాల, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా రెండవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు షేక్ దస్తగిరి కోరారు. బుధవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిర్మాణ రంగాన్నే నమ్ముకుని అత్యధిక మంది కార్మికులు జీవిసు ్తన్నారని, ఇటీవల కరోనా కారణంగా తీవ్ర కొరత నెలకొందన్నారు. ఫలితంగా నిర్మాణ రంగలో వాడే ముడి సరుకుల ధరలు భారీగా పెంచడంతో మధ్య, చిన్నస్థాయి బిల్డర్లు నిర్మాణం చెప్పడం మానేశారని దీంతో నిర్మాణ రంగ కార్మికులు పనులు కోల్పోయి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్మాణ ముడి సరుకు ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు వెల్ఫేర్ బోర్డులోని నిధుల ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న అంశాలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి నాగేంద్రబాబు, అల్లి నాగరాజు, కోల ఆంజనేయులు, పాషా మేస్త్రి, సైదా, జానిపాషా తదితరులు పాల్గొన్నారు.

# పోటీల్లో ప్రతిభను చాటాలి

**నడిగూడెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోలీస్‌శాఖ ఆధ్వర ్యంలో బుధవారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాల నిర్మూలనలో ప్రజల పాత్ర అనే అంశంపై పోటీ నిర్వహించగా 50 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఎస్ఐ ఎం. ఏడుకొండలు, ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి పోటీలను ప్రారంభించిన అనంతరం మాట్లాడారు. ప్రతి ఒక్క విద్యార్థి పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటుకోవాలన్నారు. విధి నిర్వహణలో ఎంతో మంది పోలీసులు ప్రాణత్యాగం చేశారన్నారు. నేటి సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిర్వహిస్తున్న పాత్ర ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ జగన్నాధం, హెడ్‌కానిస్టేబుల్ మీరా, వైస్ ప్రిన్సిపాల్స్ రవికృష్ణ, రేణుక, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మునుగోడుకు ఏమి చేస్తారో చెప్పి బిజెపి ఓట్లు అడగాలి: మంత్రి

**నాంపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త** మునుగోడు నియోజకవర్గానికి ఏమి చేస్తారో చెప్పి బిజెపి నాయకులు ప్రజలను ఓట్లు అడగాలని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పేర్కొన్నారు. మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని టిపి గౌరారం, తుంగపహాడ్, మల్లపురాజుపల్లి, తిరుమలగిరి గ్రామాల్లో నిర్వహించిన రోడ్‌షోలో ఆయన టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మునుగోడు అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం నేటికీ ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచి కాంట్రాక్టుల కోసం బిజెపిలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మూడేళ్ల పాలనలో ఏనాడు నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో లేరన్నారు. అటువంటి వ్యక్తి మళ్లీ గెలిచినా ప్రజలకు అందుబాటులో ఉంటాడా అని ప్రశ్నించారు. రాజగోపాల్‌రెడ్డికి వ్యాపారాలు, కాంట్రాక్టులపై ధ్యాస తప్ప ప్రజల సంక్షేమంపై ఆలోచన లేదన్నారు. దేశవ్యాప్తంగా మతోన్మాద రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని మునుగోడు ఎన్నికల్లో ఓడించి దేశం నుండి తరిమికొట్టాలన్నారు. టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే నియోజవర్గంలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవచ్చన్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా ఆశీర్వదించి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే సేవకుడిగా మారి నియోజవర్గ ప్రజలకు సేవ చేసుకుంటానన్నారు. గతంలో ఎమ్మెల్యేగా కొనసాగిన సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశానన్నారు. రూ. 600 కోట్లతో నూతన రోడ్లు వేయించుకున్నామని, రూ. 2 వేల కోట్లతో చర్లగూడెం, లక్ష్మణాపురం రిజర్వాయర్ల నిర్మాణ పనులు చేపట్టామన్నారు. అవి పూర్తయితే రెండు లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. ముందుగా ఆయా గ్రామాల ప్రజలు రోడ్‌షోకు బతుకమ్మలు, బోనాలు, కోలాటాలు, డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు మంత్రి జగదీష్‌రెడ్డి సమక్షంలో



టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మునుగోడులో పోటీ చేసే టిఆర్ఎస్ అభ్యర్థి దద్దమ్మ

**మునుగోడు, అక్టోబర్ 26 ప్రభాతవార్త** మునుగోడులో పోటీ చేసే టిఆర్ఎస్ అభ్యర్థి దద్దమ్మనా... మునుగోడు నియోజకవర్గాన్ని కెటిఆర్ ఎందుకు దత్తత తీసుకోవాలి. రాష్ట్రంలో గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట మూడే నియోజకవర్గాలు ఉన్నాయా అని మాజీ ఎమ్మెల్యే, బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ఎన్నికల మేనిఫెస్టోను హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, ఎంపి ధర్మపురి అరవింద్, ఎన్నికల స్టీరింగ్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, శ్రీనివాస్‌రెడ్డి రాష్ట్ర బిజెపి నాయకత్వం ఆధ్వర్యంలో విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 500 రోజుల్లో మునుగోడు నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నిధుల నుండి చేపట్టబోయే ప్రణాళికను రాజగోపాల్‌రెడ్డి చదువుతూ రూ. 200 కోట్లతో రోడ్ల అభివృద్ధి, టెక్స్‌టైల్స్ పార్కు ఏర్పాటు, ఫ్లోరైడ్ నివారణకు మునుగోడులో పరిశోధన కేంద్రం ఏర్పాటు, రూ. 25 కోట్లతో చౌటుప్పల్ అభివృద్ధి, మర్రిగూడకు నవోదయ పాఠశాల కేటాయింపు, సత్వర సాగు నీటి ప్రయోజన పథకం, ఉద్యోగాల మేళా, నిరుద్యోగులకు రుణాలు, నైపుణ్యత అభివృద్ధి కేంద్రం, వివిధ వ్యాపారులకు స్వనిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం, చౌటుప్పల్‌లో 10 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణం, పర్యాటక కేంద్రంగా రాచకొండ ప్రాంతం, మండల కేంద్రాల్లో అదనపు ప్రభుత్వ బ్యాంకు శాఖల ఏర్పాటు చర్యలు, అన్ని ప్రభుత్వాసుపత్రుల ఆధునికీకరణ, వాటి అభివృద్ధి, అమృత సరోవర పథకం ద్వారా బ్యాంకుల నిర్మాణం, కేంద్ర గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా గ్రామాలకు నేరుగా నిధులు, ప్రతి మండలంలో పిఎం శ్రీ పాఠశాలల ఏర్పాటు, టిఆర్ఐఎఫ్ ఈడి పథకం ద్వారా గిరిజనుల ఉత్పత్తుల మార్కెటింగ్ కార్యాలయ ఏర్పాటుకు చర్యలు, ఎంఈఐటిఐ ఎలక్ట్రానిక్ కేంద్రాల ఏర్పాటు, ఖేలో ఇండియా పథకం ద్వారా చౌటుప్పల్‌లో క్రీడా మైదానం, పిఎం ఫసల్ భీమా యోజన పథకం, మహిళా సాధికారతకు కృషి, జలశక్తి అభియాన్ పథకం ద్వారా తాగు నీటి సరఫరా తదితర కార్యక్రమాలకు ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. మిగులు బడ్జెట్‌గా ఏర్పడిన తెలంగాణ నేడు కెసిఆర్ పాలనలో అప్పుల ఊబిలో కూరుకుపోయిందని,



ఉద్యోగులకు నెలవారీ వేతనాలు ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమకారులకు ద్రోహం చేసి పదవులు, కార్పొరేషన్ చైర్మన్ లాంటి అధికార పదవులు ఉద్యమ ద్రోహులను అందలమెక్కిస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారత రాష్ట్ర సమితిగా మార్చి తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తున్నారన్నారు.

## ప్రశ్నించే గొంతు లేకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు: రాజగోపాల్‌రెడ్డి

**మునుగోడు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ప్రభుత్వం పనులు చేయకపోతే ప్రశ్నించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను 18 మందిని గెలిపించారని ప్రశ్నించే గొంతులు లేకుండా 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను దారుణంగా కొనుగోలు చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని బిజెపి అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కిష్టాపురం, ఇప్పర్తి, పలివెల, ఎల్లగూడెం, రావిగూడెం, జక్కలవారిగూడెం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రజలు, బిజెపి కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను జ్వరం వచ్చి ఆరోగ్యం చెక్ చేయించుకుంటే కెటిఆర్ డ్రామాలాడుతున్నాడని అంటున్నారని, అసలైన డ్రామారావు కెసిఆర్ అని కొడుకును ముఖ్యమంత్రిని చేసేందుకు కెసిఆర్ చూస్తున్నాడని, కుటుంబ రాజకీయాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చుకున్నామా అన్నారు. మునుగోడు ప్రజలకు కుటుంబ పాలన కావాలా, రాచరిక పాలన కావాలా, ప్రజాస్వామ్య పాలన కావాలో తేల్చుకోవాలన్నారు. మునుగోడు ప్రజల తీర్పు కోసం ప్రపంచమంతా ఎదురు చూస్తుందని, ఎన్నికల్లో మునుగోడు ప్రజలు ధర్మం వైపు నిలబడి ధర్మాన్ని గెలిపించాలని ఆయన అన్నారు. కెసిఆర్ ఆరు ఎకరాలు ఉన్న భూమిని 600 ఎకరాలుగా చేసుకున్నాడని, కొడుకుకు ఒక ఫామ్ హౌజ్, బిడ్డకు ఒక ఫామ్ హౌజ్, అల్లుడికి ఒక ఫామ్ హౌజ్ నిర్మించుకున్నారని, అధికారం, డబ్బు శాశ్వతం కాదని హుజూరాబాద్ ప్రజలు నిరూపించారన్నారు. మూడున్నర సంవత్సరాల్లో సిద్దిపేటకు రూ. 712 కోట్లు అభివృద్ధి కోసం ఇచ్చాడని, మునుగోడు నియోజకవర్గంకు రూ. 2.50 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కెసిఆర్ మాటలు నమ్మే పరిస్థితుల్లో లేరని, ఈ కుటుంబ పాలన అంతమొందించేందుకు తెలంగాణ ఉద్యమకారులంతా ఏకమవుతారన్నారు. తనను ఓడించేందుకు ఎమ్మెల్యేలు, మంత్రులు ఇక్కడకు వచ్చారని, ఈ ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో కొట్లాడినప్పుడు ఏ ఒక్కరు పట్టించుకోకుండా హేళన చేశారని ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఇక్కడి ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఆనాడు నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా తుపాకులు పట్టి పోరాడిన గడ్డ మునుగోడు గడ్డ అని, ఆరు నెలలు తనను ఎంత ఇబ్బంది పెట్టినా హుజూరాబాద్ ప్రజలు తన గుండెల్లో పెట్టుకుని కెసిఆర్‌కు దిమ్మతిరిగే ఫలితం ఇచ్చారని అదే ఫలితం మునుగోడు గడ్డ మీద కూడా రిపీట్ అవుతుందని ఆయన తెలిపారు. గ్రామంలో వంద మందికి ఒక బెల్టుషాప్ పెట్టి తాపిస్తున్నాడని, కొంపలు కూలుస్తున్నాడని ఏమీ లేని కెసిఆర్‌కు వేల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయన్నారు. త్యాగాల చరిత ఉన్న గ్రామాలకు త్యాగాలు నిలిపే గొప్ప సువర్ణ అవకాశం వచ్చిందని, సిపిఐ, సిపిఎం పార్టీలను దబ్బుడం, సూది పార్టీలను అవమానించిన తీరును కమ్యూనిస్టులు మర్చిపోయారా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ అన్నం పెడితే అదే పార్టీకి సున్నం పెట్టి ద్రోహం చేసింది కెసిఆర్ కాదా అని ఆయన అన్నారు. ఎన్నికతో కెసిఆర్‌పై యుద్ధం ఆగిపోదని కెసిఆర్ అహంకారాన్ని బొంద పెట్టే వరకు యుద్ధం చేస్తామన్నారు. ప్రజలకు సేవ చేసే రాజగోపాల్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి చాడ సురేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బిజెపి రాష్ట్ర నాయకులు మారగోని రవి యాదవ్, బిజెపి జిల్లా నాయకులు వేదాంతం గోపినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన అందిస్తున్న కెసిఆర్ రుణం తీర్చుకోవాలి

**మునుగోడు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



సాధించుకున్న తెలంగాణలో తెలంగాణ బిడ్డలందరికీ సంక్షేమ పాలన అందించాలన్న సదుద్దేశ్యంతో వందలాది సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి ప్రతి తెలంగాణ బిడ్డకు ఏదో ఒక రూపంలో లబ్ధి చేకూర్చిన మహనీయమైన వ్యక్తి కెసిఆర్ అని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పేర్కొన్నారు. బుధవారం మునుగోడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని కల్వకుంట్ల, కొంపల్లి గ్రామాల్లో ఆయన పార్టీ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ జాతీయ రాజకీయాల్లోకి వస్తే పెను ప్రమాదం తప్పదని భావించి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి కాంట్రాక్టు అప్పగించి ఒక పావుగా వాడుకుని ఉప ఎన్నికలు తెచ్చిన విషయాన్ని ప్రజలంతా గుర్తించాలన్నారు. కల్వకుంట్ల అంటే కెసిఆర్ ఇంటి పేరు అని, కెసిఆర్ ఇంటి పేరుతో ఉన్న గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు.

## మట్టపల్లిలో యధాతధంగా దర్శనాలు

**మఠంపల్లి అక్టోబర్ 26 ప్రభాతవార్త**



సూర్యగ్రహణం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ప్రధాన ద్వారాన్ని మంగళవారం ద్వార బంధనం చేసి పూజలు నిలిపివేశారు. బుధవారం ఉదయం ఆలయ సంప్రోక్షణ అనంతరం భక్తులకు యధావిధిగా స్వామి వారి దర్శనాలు ప్రారంభమయ్యాయి. ఉదయం ప్రాతఃకాల పూజ తదితర కార్యక్రమాలతో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి నిత్యకళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్త చెన్నూరు విజయ్‌కుమార్, ఈవో సిరికొండ నవీన్‌కుమార్‌లు తెలిపారు. స్వామి వారినిదర్శించుకునేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

## దమ్మున్న బిజెపి మగాడు లెంకలపల్లి రండి

**వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపిన కెసిఆర్**

**టిఎస్ ఎఫ్‌డిఎస్ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి**

**మర్రిగూడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపిందని తెలంగాణ రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో వికలాంగుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వికలాంగులకు రూ. 3016 అందజేస్తూ ఆసరాగా నిలవడమే కాకుండా వికలాంగుల సహకార సంస్థ ద్వారా వికలాంగుల ఉపకరణాలు ఉచితంగా అందిస్తూ సబ్సిడీపై రుణాలు అందిస్తూ వికలాంగుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఫించన్ రూ. 700 కంటే ఎక్కువగా లేదని, భవిష్యత్‌లో తెలంగాణలో బిజెపి అధికారంలోకి వస్తే అన్ని రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణలో కూడా రూ. 700 ఫించన్ అమలు చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందించే ఫించన్ పొందుతున్న వారంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలను గురించి వివరించాలని కోరారు. దమ్మున్న బిజెపి మగాడు ఎవరైనా లెంకలపల్లికి రావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై బహిరంగ చర్చకు తాను సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసి మళ్లీ ప్రతిపక్ష ఎమ్మెల్యేగా పోటీ చేయడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. తన స్వార్థం కోసం రాజగోపాల్‌రెడ్డి రూ. 18 వేల కోట్లకు అమ్ముడుపోయి ఉప ఎన్నికలు తెచ్చారన్నారు. ఈ ఉప ఎన్నికల్లో రాజగోపాల్‌రెడ్డిని ఓడించి ఆయనకు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. వికలాంగుల సమాజానికి అనునిత్యం అండగా ఉంటున్న టిఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి ప్రభాకర్‌రెడ్డిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల చైర్మన్ కె. వాసుదేవరెడ్డి, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, గజ్వేల్ రజక సంఘం కన్వీనర్ ఎల్లేష్, జడ్పీటీసిలు ఎల్లయ్య, సత్యనారాయణ, అర్జున్‌గౌడ్, రామచంద్రం, సర్పంచ్ పాక నగేష్, టిఆర్ఎస్ మండల కార్యదర్శి అయితగోని వెంకటయ్య, గంట రవి, పరిపూర్ణచారి, ఏర్పుల సంజీవ, ఏర్పుల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా అదనపు కలెక్టర్

**మర్రిగూడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నికల నేపథ్యంలో మండల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలోని 253, 254 పోలింగ్ కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు బుధవారం పరిశీలించారు. ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా పోలింగ్ స్టేషన్‌లలో కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రంలోని వసతి ఏర్పాట్లు, టాయి లెట్‌లను తనిఖీ చేశారు. పోలింగ్ సిబ్బంది బస చేసే విధంగా ఓటర్‌లు ఓటు హక్కు వినియోగించుకునేలా కనీస సౌకర్యాలు కల్పించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. పోలీస్ శాఖ ద్వారా ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. పోలింగ్ స్లిప్‌ల పంపిణీని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్థానిక అధికారులు ఉన్నారు.

## గౌడ్‌లను ఆదుకుంటుంది టిఆర్ఎస్ ప్రభుత్వమే

**మర్రిగూడ, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

గౌడ కులస్తులను అన్ని విధాలుగా ఆదుకుంటున్న ప్రభుత్వం ఏదైనా ఉందంటే అది కెసిఆర్ పాలనలో ముందుకెళ్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటేనని మాజీ ఎంపిపి అనంతు రాజుగౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపి పాలిత రాష్ట్రాల్లో గౌడ్‌లకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఇక్కడ కూడా బిజెపికి ఓటు వేసి గెలిపిస్తే మన పరిస్థితి కూడా అలాగే మారుతుందన్నారు. మన వెన్నంటి ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న ప్రభుత్వానికి గౌడ కులస్తులంతా అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కట్కూరి వెంకటేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు పందుల రాములుగౌడ్, గేడ నాయకులు వీరమళ్ల లోకేష్, నల్ల శేఖర్, పందుల యాదయ్య ఉన్నారు.

## టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి**

**మునుగోడు రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



మునుగోడు ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు పరిధిలోని బుధవారం ఊకొండిలో ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. దేశంలో ఎక్కడలేని సంక్షేమ పథకాలు కెసిఆర్ ప్రవేశపెట్టారని తెలిపారు. మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కారుగుర్తుపై ఓటు వేసి సిపిఐ, సిపిఎం బలపర్చిన టీఆర్ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బోయపల్లి రవి, ఎంపిటిసి పోలగోని విజయలక్ష్మిసైదులు, మేడి చంద్రస్వామి, టీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు మాదగోని రిషికేష్‌గౌడ్, మాదగోని దేవలోకం, దొడ్డి రామకృష్ణ, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

## హమాలి ఫెడరేషన్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్యాపేట అక్టోబర్ 26 ప్రభాతవార్త**



హమాలి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను బుధవారం ప్రగతిశీల హమాలి మిల్ వర్కర్స్ ఫెడరేషన్ సంఘ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్టియు రాష్ట్ర కోశాధికారి గంటా నాగయ్య మాట్లాడుతూ అక్టోబర్ 31న యాదాద్రి, బువనగిరి జిల్లా ఆలేరులో ప్రగతిశీల హమాలి మిల్ వర్కర్స్ ఫెడరేషన్ మూడవ రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు బరువులు మోసే హమాలి కార్మికులకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు అమలు కావటం లేదని ,సంక్షేమ బోర్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఆలేరులో జరిగే హమాలీ రాష్ట్ర మహాసభలో హమాలికార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందిస్తామని అలాగే రాష్ట్ర నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక కాబడిన 150మంది ప్రతినిధులు మహాసభలకు హాజరవుతున్నారని అన్నారు. కావున జిల్లాలో హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సైదులు,లక్ష్మయ్య, జానయ్య,వెంకన్న,బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసు సంస్మరణ ర్యాలీ నిర్వహించిన పోలీసులు

**సూర్యాపేట అక్టోబర్ 26 ప్రభాతవార్త**



శాంతి భద్రతల పరిరక్షణలో , విధి నిర్వహణలో తీవ్రవాదుల చేతిలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పిస్తూ జిల్లా కేంద్రంలోని పిఎస్ ఆర్ సెంటర్ నుండి రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వరకు పోలీసు స్మారక సంస్మరణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట సబ్ డివిజన్ ఆళీఖ నాగభూషణం పాల్గొని మాట్లాడారు. ఆళీఖ మాట్లాడుతూ పోలీసులు ప్రతిరోజూ 24 గంటలు ప్రజల రక్షణ కొరకు పనిచేస్తూ వున్నారని, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పనిచేస్తున్న పోలీసులను తీవ్రవాదులు పొట్టనబెట్టుకుంటున్నారాని అన్నారు. పోలీసులు విధి నిర్వహణలో అమరులైన పోలీసులకు నివాళులు అర్పించేందుకు ప్రతి సంవత్సరం అక్టోబర్ 21 నుండి పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ ఎఖిళీ గారి ఆదేశాల మేరకు మంగళవారం నాడు పట్టణంలో కళాశాల, పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. పోలీసు యునిఫాం అనేది భద్రతకు, క్రమశిక్షణకు మారుపేరని వారు తెలిపారు.

## దేవరకొండ పోలీస్ స్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం

**దేవరకొండ అక్టోబర్ 26 ప్రభాతవార్త**



దేవరకొండ పోలీస్ స్టేషన్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించిన పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం దేవరకొండ పట్టణంలో ఉన్న కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులకు నిర్వహించారు, పోలీస్ స్టేషన్ మరియు స్టేషన్లో పనితీరు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు, విద్యార్థులకు పోలీస్ శాఖ యొక్క విధులు, 100 డయల్, పోలీస్ శాఖలో ఉపయోగించే ఆయుధాలు, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలు, సైబర్ నేరాలు సహా పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో ఎస్సైలు బాలకృష్ణ, సతీష్, వెంకటయ్య, నందులాల్, బిక్షమయ్య తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు,

## రజక, నాయిబ్రాహ్మణులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**చండూరు రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



రజక, నాయిబ్రాహ్మణులకు టిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రజక, నాయిబ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రజకులు, నాయిబ్రాహ్మణుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, అందులో భాగంగానే 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అందిస్తున్నట్లు తెలిపారు. గతంలో విద్యుత్ సరఫరా సక్రమంగా లేక రజకులు, నాయిబ్రాహ్మణులు అనేక ఇబ్బందులు ఎదుర్కొనే వారని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాతనే 24 గంటల విద్యుత్ సరఫరా జరగడంతో నాయి బ్రాహ్మణులు ఎక్కువ సమయం వృత్తి కొనసాగిస్తున్నారని, ఎక్కువ జతల దుస్తులు ఇస్త్రీ చేయడంతో ఆర్థికపరమైన ఎదుగుదల కూడా కనిపిస్తుందన్నారు. గతంలో మంచి నీటి కోసం నల్లాల దగ్గర గొడవలు పడే వారని, నేడు మిషన్ భగీరథతో ఇంటింటికి నల్లా ఇవ్వడంతో రజక, నాయిబ్రాహ్మణులకు పని చేసుకునే సమయం మిగులుతుందన్నారు. చండూరు పట్టణంలో చాలా మంది నిరుపేదలైన రజక, నాయిబ్రాహ్మణులకు ఎన్నికల తరువాత డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ బాల్క సుమన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో కులాలకతీతంగా సంక్షేమ పథకాలు అమలవుతుండడంతో నాయి బ్రాహ్మణులు, రజకులు మొత్తం టిఆర్ఎస్ వెంట నడుస్తున్నారని, ఉప ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటేసి బిజెపికి, రాజగోపాల్‌రెడ్డికి బుద్ధి చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ రమణ, ప్రభుత్వ చీఫ్ విప్ ధాస్యం వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు సత్యనారాయణ, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**మాడ్గులపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



మండలంలోని తోపుచర్ల గ్రామనికి చెందిన వల్లపుదాసు పద్మ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న తోపుచర్ల గ్రామపంచాయతీ సర్పంచ్ మంగ యాదయ్య స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బుధవారం వల్లపుదాసు పద్మ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి భర్త వల్లపుదాసు చిన్నసోమయ్య, కుమారుడు వల్లపుదాసు భిక్షం కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యులు మంగ శ్రీనివాస్, మంగ నాగరాజు, బొప్పని లక్ష్మయ్య, వల్లపుదాసు జానమ్మధనయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టా శ్రీనివాస్‌రెడ్డి, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వల్లపుదాసు దేవయ్య, కిరణ్, అశోక్, పాంపాటి నాగరాజు, మంగ యాదగిరి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి అండగా ఉంటాం: టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన వల్లపుదాసు పద్మ కుటుంబానికి అండగా ఉంటామని టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య అన్నారు. మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామానికి చెందిన వల్లపుదాసు పద్మ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు గున్‌రెడ్డి గోపాల్‌రెడ్డిలతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

**వేములపల్లి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**



వానకాల సీజన్లో ముందస్తుగా బోరుబావుల కింద సాగు చేసిన వరిపంటలు కోతల దశకు వచ్చిన ఇంత వరకు ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్లను ప్రారంభించలేదని సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో రైతులు రైస్ మిల్లుల్లో ధాన్యం అమ్ముకోవడం జరుగుతుందన్నారు. మిల్లర్లు వరిధాన్యానికి క్వింటాకు రూ.2500తగ్గకుండా గిట్టుబాటు ధర ఇవ్వాలని, సన్నరకం ధాన్యానికి మద్దతు ధర విషయంలో ఏలాంటి పేచీలు పెట్టకుండా మద్దతు ధర అందించి దొడ్డురకం ధాన్యం కొనుగోలు వెంటనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కోడిరెక్క వెంకన్న, రైతులు వెంకటేశం, వెంకట్‌రెడ్డి, పకీరయ్య, సత్యం, సైదులు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ రాకతోనే తెలంగాణ సమస్యల పరిష్కారం

**అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి**
**మునుగోడు, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ఆసరా ద్వారా ఆదుకుంటున్న కేసీఆర్ గారికి అండగా ఉందామని, వికలాంగుల పెన్షన్ లబ్ధిదారుల ఇంటింటి ప్రచారంలో భాగంగా టీఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ఆదేశాల మేరకు నేడు మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వికలాంగుల పెన్షన్ లబ్ధిదారుల ఆత్మీయ సమావేశంలో గ్రామ సహా ఇంచార్జ్, అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి గారితో కలిసి పాల్గోన్న రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి .ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న వికలాంగుల సమస్యలను చైర్మన్ అడిగి తెలుసుకున్నారు. వారికి గతంలో ఉన్న బాధలు, తెలంగాణ రాష్ట్రం వచ్చాక వస్తున్న పెన్షన్స్ తో కుటుంబం గడుస్తుందని చైర్మన్‌కి వివరించారు. ఈ ప్రాంతంలో ఉమ్మడి పాలకులు త్రాగు నీరు అడిగినా కనీసం పట్టించుకోలేదని తద్వారా ఈ ప్రాంతంలో ఫ్లోరోసిస్ కేసులు ఎక్కువయ్యి తీవ్ర ఇబ్బందులకు గురయ్యామని వికలాంగులు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం చైర్మన్ డా.కె.వాసుదేవరెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడి కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తరువాత మిషన్ భగీరథ నీళ్లతో ఈ ప్రాంతాన్ని ఫ్లోరోసిస్ రహిత ప్రాంతంగా తీర్చిద్దిద్దారని,గడిచిన 8 సంవత్సరాలుగా టీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తు, వికలాంగుల సమాజానికి అను నిత్యం అండగా ఉంటున్న టీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో వికలాంగ ప్రతినిధులు రాము, అంజి ,టీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపసర్పంచి చెక్‌పవర్ రద్దు

**డిండి, అక్టోబర్ 26 ప్రభాతవార్త** మండలకేంద్రమైన డిండి గ్రామపంచాయతీకి చెందిన ఉపసర్పంచి నూకం వెంకటేష్ చెక్‌పవర్‌ను రద్దు చేసిన విదితమే. దీంతో బుధవారం స్థానిక గ్రామపంచాయతీలో నూతన చెక్‌పవర్ సభ్యునిగా నాలుగవ వార్డుకు చెందిన వార్డుసభ్యులు మహ్మద్ నిరంజన్‌ను వార్డుసభ్యులు ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు డిండి పంచాయతీ కార్యదర్శి శ్రావణ్‌కుమార్ తెలిపారు. చెక్‌పవర్ సభ్యునిగా ఉంటూ చెక్కులపై సంతకాలు చేయకపోవడంతో స్థానిక సర్పంచి జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు విచారణ అనంతరం ఈనెల 20న జిల్లా ఉన్నతాధికారులు ఉపసర్పంచి నూకం వెంకటేష్ చెక్‌పవర్‌ను రద్దు చేసిన విషయం విదితమే. దీంతో నూతన చెక్‌పవర్ సభ్యుని ఎన్నిక అనివార్యమైంది.

# స్టడీ మెటీరియల్ పంపిణీ

**డిండి, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లి ఎనమీదవ తరగతి విద్యార్థులకు 2022-2023 విద్య సంవత్సరంలో జరగబోవు ఎన్.ఎం.ఎం.ఎస్ (నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్షిప్) పరీక్ష కు సంబంధించిన మెటీరియల్‌ను చెరుకుపల్లి గ్రామ యువజన నేత అడపాల రాంరెడ్డి అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి ఉపాధ్యాయులు తిరుపతయ్య, జయరాజు, సృజన, రమాదేవి, వేణు, ప్రభావతి, ధనమ్మ, లాల్ సింగ్, లెనిన్ బాబు, శ్రీను, పాల్గొన్నారు

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా పౌరసరఫరాల అధికారి ఊర వెంకటేశ్వర్లు**
**కట్టంగూర్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంటను మద్దతు ధరకు కొనుగోలు చేసే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పౌరసరఫరాల అధికారి ఊర వెంకటేశ్వర్లు అన్నారు. కట్టంగూరు మండల కేంద్రంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోకుండా ఉండేందుకుగాను ప్రభుత్వం ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రైతులు తేమ, తాలు లేకుండా శుభ్రమైన ధాన్యాన్ని తీసుకువస్తే ఏ గ్రేడుకు క్వింటాకు రూ. 20 60, సాధారణ రకానికి రూ 2040 చొప్పున మద్దతు ధర పొందవచ్చునన్నారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులకు గురి కాకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. కొనుగోలు జాప్యం చేయకుండా సత్వరమే జరిగే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నాగేశ్వరరావు, డీటిసిఎస్ రాచకొండ జ్యోతి, కట్టంగూర్ పిఎసిఎస్ సీఈఓ మల్లారెడ్డి, సెంటర్ ఇంచార్జ్ చెరుకు చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చెరువు అన్నారం, కురుమర్తి, పరడా, నారెగుడెం గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కట్టంగూర్ తహశీల్దార్ గుగులోతు దేశ్యానాయక్, మండల అభివృద్ధి అధికారి పోరెల్ల సునీత, మండల పంచాయతీ అధికారి అత్తర్ ఫర్వేజ్, మండల వ్యవసాయ అధికారి సంకోజు శ్రీనివాస్ , ఏపీఎం చేగోని వినోద, సీసీలు కాడింగు శంకర్, కొండ మట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిత్యాన్నదాన కార్యక్రమం ప్రారంభం

**-మిర్యాలగూడ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి**
**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



ప్రముఖ సామాజికవేత్త, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఆధ్వర్యంలో చేపట్టిన నిత్యాన్నదాన కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. కార్తీకమాస ప్రారంభం అయ్యప్ప స్వాముల దీక్షల సందర్భంగా నిత్యాన్నదాన కార్యక్రమాన్ని పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీ బండి కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ మాలాధారణ చేసిన స్వాములు బిక్ష కోసం ఇబ్బంది పడకూడదనే సదుద్దేశంతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రతి రోజు మద్యాహ్నం 12గంటలకు బిక్ష ప్రారంభమవుతుందని, స్వాములందరు తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు , బిఎల్ఆర్ బ్రదర్స్, అయ్యప్పస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అధికారులకు వినతి

**మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 26 ప్రభాతవార్త**




మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామ శివారులో 628 సర్వేనెంబర్‌లో ఉన్న ప్రభుత్వ భూమి అక్రమదారులపై రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య డిమాండ్ చేశారు. బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ భూమిలో బుడిగ జంగాల కులస్తులకు ఇండ్ల పట్టాలిచ్చిన అధికారులు వారికి భూమిని చూపడం లేదని, దీంతో ఇతరులు దొంగ కాగితాలు తయారు చేసి భూ అక్రమణకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల మధుసూదన్ అనే వ్యక్తి వ్యాలిడ్ లేని పట్టా చూపించి అక్కడ ఉన్న బుడగ జంగాల ప్రజలను బెదిరిస్తున్నాడని పేర్కొన్నారు. వెంటనే మండల తహశీల్దార్ విచారణ చేసి గతంలో ఇండ్ల పట్టాలు ఇచ్చిన వాళ్లకు స్థలం చూపించడంతో పాటు ప్రభుత్వ భూమిని అక్రమించుకున్న వారిపై చర్య తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సైదమ్మ, కాశి, భరత్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించేంత వరకు ఉద్యమం చేస్తాం

**-బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు**
**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**



మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించేంత వరకు ఉద్యమం చేస్తామని బిసి సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం స్థానిక నాగార్జున డిగ్రీకళాశాలలో అయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జిఓ విడుదల చేయాలని, జిల్లా అయితే వచ్చే లాభాల గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఐఎంఐఎం జిల్లా కార్యదర్శి ఫరూక్, కవిత, సుజాత, గాయత్రి, ప్రియాంక లావణ్య, సాయి, కోటేశ్వరి, సైదులు, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

**-రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**



**మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 26 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బిసిలకు రాష్ట్ర ప్రభుత్వం అణిచివేత దోరణిలో వ్యవహరిస్తుందని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. బుధవారం బిసి యువజన సంఘం సమావేశంలో అయన మాట్లాడుతూ బిసిలు పేదరికంలో ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మునుగోడు నియోజకవర్గంలో ఉన్న బిసిలందరికి బిసి బంధు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శ్రీను, గంగాధర్, రాము, శేఖర్, నవీన్, సతీష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు



**-సైకిల్‌ర్యాలీ, ఒపెన్‌హౌజ్ కార్యక్రమాన్ని జిల్లా పోలీస్**
**నల్లగొండ టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా నేడు జిల్లా ఎస్పి రెమా రాజేశ్వరీ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు అమరవీరుల త్యాగాలను, స్మరిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి చర్లపల్లి బైపాస్ వరకు 12వ బెటాలియన్ సిబ్బంది, జిల్లా పోలీస్ సిబ్బంది సంయుక్తంగా సైకిల్ ర్యాలీ నిర్వహించి దేవకొండ డిఎస్పీ కార్యాలయం, మిర్యాలగూడ 2 టౌన్ పోలీస్‌స్టేషన్, నల్లగొండ 1వ టౌన్ పోలీస్‌స్టేషన్‌లలో జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులకు పోలీస్ సిబ్బంది నిర్వహించే విధులు, విధి నిర్వహణలో ఉపయోగించే ఆయుధాలు, బాంబ్ డిటెక్టర్ పరికరాలు, పోలీస్ డాగ్స్ వాటి పనితీరు కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఎస్పి సురేష్‌కుమార్, ఆర్ఐలు హరిబాబు, శ్రీనివాస్, సంతోష్, ఎస్ఐ రాజశేఖర్‌రెడ్డి, ఆర్ఎస్ఐలు కళ్యాణ్‌రాజ్, రాజీవ్, అఖిల్, రాహుల్, , సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# హానికరమైన చెత్త, ప్లాస్టిక్ కవర్లపై వార్డు ప్రజలకు అవగాహన

**నల్లగొండ టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**

తడి, పొడి చెత్తను వేరుచేసి మున్సిపాలిటీ సిబ్బందికి ఇవ్వాలని మున్సిపల్ కమీషనర్ కె.వి.రమణాచారి అన్నారు. బుధవారం నీలగిరి పట్టణంలోని 10వ వార్డు కనకదుర్గా కాలనీలో తడి చెత్త, పొడి చెత్త హానికరమైన చెత్త, ప్లాస్టిక్ కవర్లపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70మైక్రాన్ల లోపు ప్లాస్టిక్ కవర్లపై నిషేదం ఉన్నందున వాటిని వాడొద్దని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్, అంగోతు ప్రదీప్‌నాయక్, పర్యావరణ ప్రేమికుడు సురేష్‌గుప్తా, మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు అశోక్‌కుమార్, నర్సింహారెడ్డి, శివ, టిపిఎస్, ఖాదర్, జెపిఓ ఎస్.శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్స్ రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

# డైట్‌లో జిల్లాస్థాయి జానపద నృత్య పోటీలు

**నల్లగొండ టౌన్, అక్టోబర్ 26 ప్రభాతవార్త:**

జిల్లా స్థాయిలో ఉన్న పాఠశాలల విద్యార్థులకు జానపద నృత్య పోటీలను జిల్లా విద్యాశాఖాధికారి బి.భిక్షపతి ప్రారంభించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కళలు, సహపాఠ్య కార్యక్రమాలు విద్యార్థుల మానసిక, ప్రశాంతతకు, శారీరక దృఢత్వానికి ఉపయోగపడుతాయన్నారు. మొదటి బహుమతి తెలంగాణ సాంఘీక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, ద్వితీయ బహుమతి పెద్దకాపర్తి ఉన్నత పాఠశాల చిట్యాల, తృతీయ బహుమతి చెన్నాయిపాలెం ఉన్నత పాఠశాల త్రిపురారం మండలాల వారు పొందారు. మొదటి బహుమతి వారు రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలలో పాల్గొననున్నారు. నిర్వహకులు వంగూరి వీరయ్య, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్‌పాలిటి:

రాజ్యాంగ ప్రవేశిక:
ప్రవేశిక రాజ్యాంగానికి ఉపోద్ఘాతం, పీఠిక, మాతృక వంటిది.
భారత రాజ్యాంగం ప్రవేశికతో ప్రారంభమవుతుంది.
1946, డిసెంబరు 13న రాజ్యాంగ పరిషత్‌లో జవహర్‌లాల్‌నెహ్రూ ప్రవేశపెట్టిన లక్ష్యాలు ఆశయాల తీర్మానం ప్రవేశికకు మూలాధారం.
భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పునాదులను ఆధారం చేసుకుని, భవిష్యత్తులో మన రాజ్యాంగం సాధించాల్సిన లక్ష్యాలు, ఆశయాలను రాజ్యాంగ నిర్మాతలు భారత రాజ్యాంగ పీఠికలో పొందుపరిచారు.

ప్రవేశికకు ప్రేరణ:
అమెరికా రాజ్యాంగం:
రాజ్యాంగ ప్రవేశికను అమెరికా నుంచి గ్రహించారు.. అమెరికా రాజ్యాంగం కూడా ప్రవేశికతోనే మొదలవుతుంది.
ఫ్రెంచి విప్లవం: ప్రవేశికకు మూలాధారమైన స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, న్యాయం అనే భావనలను ఫ్రెంచి విప్లవం నుంచి తీసుకోవడం జరిగింది.
రష్యా విప్లవం: సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అనే ఆదర్శాలను రష్యా విప్లవం నుంచి సంగ్రహించాం.
లక్ష్యాల తీర్మానం: జవహర్‌లాల్ నెహ్రూ అందించిన చారిత్రక లక్ష్యాల, ఆశయాల తీర్మానం రాజ్యాంగ రూపకర్తల ప్రవేశికను రూపొందించడంలో దిక్సూచిలా పనిచేసింది.

ప్రవేశిక:
భారతదేశ ప్రజలమైన మేము భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించుకోవడానికి పౌరులందరికీ
-సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని
-ఆలోచన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం ఆరాధనల్లో స్వాతంత్ర్యాన్ని చేకూర్చడానికి,
-వారందరిలో వ్యక్తి గౌరవాన్ని, జాతి ఐక్యతను, అఖండతను సంరక్షిస్తూ సౌభ్రాతృత్వాన్ని పెంపొందించడానికి సత్యనిష్ఠపూర్వకంగా తీర్మానించుకుని 26, నవంబరు 1949న మన రాజ్యాంగ పరిషత్తులో పరిగ్రహించి, శాసనంగా రూపొందించుక్ను ఈ రాజ్యాంగాన్ని మాకు మేము సమర్పించుకుంటున్నాం..

ప్రవేశిక అర్థవివరణ:
భారత రాజ్యాం ప్రవేశికను నాలుగు విభాగాలుగా విభజించి అధ్యయనం చేయవచ్చు.
1. అధికారానికి మూలం: భారత ప్రజలమైన మేము చిత్తశుద్ధితో ఈ రాజ్యాంగాన్ని రూపొందించి, అంగీకరించి, చట్టరూపంగా మాకు మేము సమర్పించుకుంటున్నాం. దీని ప్రకారం భారత రాజ్యాంగం ప్రజలకు బాధ్యత వహించే వ్యవస్థను రూపొందించింది. అన్ని ప్రభుత్వ వ్యవస్థల అధికారానికి మూలం ప్రజలు.
2. ప్రభుత్వ స్వరూపం: సార్వభౌమ, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్రగా పేర్కొన్నారు.

సార్వభౌమాధికారం:
భారతదేశం 1947, ఆగస్టు 15న సర్వస్వతంత్ర దేశంగా అవతరించింది. దీని ప్రకారం మన దేశ అంతరంగిక వ్యవహారాల్లో ఇతర దేశాలు జోక్యం చేసుకోకూడదు. ప్రపంచ దేశాలతో స్నేహం, శాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం కోసం ఐక్యరాజ్యసమితిలో మనం సభ్యత్వం తీసుకున్నాం. అంతర్జాతీయ సంస్థల్లో భారతదేశం సభ్యత్వం తీసుకున్నప్పటికీ భారతదేశ సార్వభౌమత్వానికి ఎలాంటి ఆటంకం ఉండదు.
సామ్యవాదం:
1955లో ఆవడి జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సామ్యవాద తరహా ప్రజాస్వామ్యం తమ లక్ష్యం అని మన తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ప్రకటించారు. ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రవేశికను సవరించి సామ్యవాద అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. దీనిని సోవియేట్ యూనియన్ నుంచి తీసుకున్నారు. సామ్యవాదం అంటే ఆర్థిక న్యాయాన్ని, సమానత్వాన్ని సాధించి, వనరులను సామాజిక ప్రయోజనాలకు వినియోగించడం.
1982లో సుప్రీంకోర్టు డి.ఎస్.నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో తీర్పుచెబుతూ, ఆర్థిక, సాంఘీక, జీవన ప్రమాణాల అసమానతలను రూపుమాపడం, కార్మికుందరికీ పుట్టినప్పటి నుంచి చనిపోయేంత వరకు సరైన జీవన ప్రమాణాన్ని సమకూర్చడమే సామ్యవాద లక్ష్యం.
లౌకిక:
ఇందిరాగాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సరవణ చట్టం ద్వారా లౌకిక అనే పదాన్ని రాజ్యాంగానికి చేర్చింది. ప్రభుత్వ వ్యవహారాల్లో మత ప్రమేయం లేని రాజ్యాంన్ని లౌకిక రాజ్యం అంటారు. దీని ప్రకారం రాజ్యానికి అధికార మతం అంటూ ఉండదు. మత వ్యవహారాల్లో రాజ్యం తటస్థంగా ఉంటుంది. ప్రభుత్వ విద్యాలయాలు, ప్రభుత్వ ధనసహాయం పొందే విద్యాలయాల్లో మతబోధన నిషేధం. మనదేశం అనాదికాలం నుంచి మత సామరస్యాన్ని అనుసరిస్తుంది. భారతదేశం బౌద్ధ, జైన మతాలకు పుట్టినిల్లు. విభిన్న మతాలు మనదేశంలో ఉన్నాయి.
ఎస్.ఆర్. బొమ్మై కేసులో సుప్రీంకోర్టు తీర్పునిస్తూ లౌకికతత్వం అనేది భారత రాజ్యాంగ మౌలిక లక్షణమని పేర్కొంది.

ప్రజాస్వామ్యం:
అబ్రహం లింకన్ అభిప్రాయం ప్రకారం ప్రజాస్వామ్యం అంటే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల యొక్క ప్రభుత్వం. ఆర్టికల్ 326 ప్రకారం మనదేశంలో 18 ఏళ్లు నిండిన వయోజనులందరికీ కుల, మత, జాతి, వర్గ, లింగ వివక్షతో సంబంధం లేకుండా సార్వత్రిక వయోజన ఓటు హక్కు కల్పించారు. నిర్దష్ట కాల పరిమితిలో ఎన్నికలు నిర్వహించి, ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధుల ద్వారా బాధ్యతాయుతమైన ప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తున్నారు. ఈ ప్రక్రియలో ప్రజల విశ్వాసం మేరకే ప్రభుత్వాల మనుగడ కొనసాగుతుంది. దీనిలో ప్రజలే పాలకులు, ప్రజలే పాలితులు. ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా ప్రజలు పౌరులుగా ఎదుగుతారు.
1952లో జరిగిన తొలి లోక్‌సభ సార్వత్రిక ఎన్నికల్లో 17.32 కోట్లమంది ఒటర్లు పాల్గొన్నారు. 16వ లోక్‌సభ ఎన్నికల నాటికి వారి సంఖ్య 83 కోట్లకు చేరింది.

గణతంత్ర రాజ్యం:
భారతదేశం 1950, జనవరి 26న గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దీని ప్రకారం సర్వోన్నతాధికారం ప్రజలకు, ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులకు ఉంటుంది. రాజ్యాధినేత వారసత్వంగా కాకుండా, నిర్ణీత పదవీ కాలానికి ప్రత్యక్ష లేదా పరోక్ష పద్ధతిలో ఎన్నికవుతారు.

రాజకీయ వ్యవస్థ లక్ష్యాలు:
ప్రజలందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందించడానికి స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలను రాజ్యాంగంలో పొందుపరిచారు. శ్రేయస్సుకు ప్రాధాన్యం ఇవ్వడం వీటి లక్ష్యం.
సామాజిక న్యాయాన్ని సాధించే అంశాలను-ప్రాథమిక హక్కుల్లోనూ, ఆర్థిక న్యాయాన్ని సాధించే అంశాలను -ఆదేశిక సూత్రాల్లోనూ, రాజకీయ న్యాయాన్ని సాధించే అంశాలను ఎన్నికల ప్రక్రియలోనూ పొందుపరిచారు.

చట్టం అమలు తేది:
1949 నవంబరు, 26న రాజ్యాంగాన్ని ఆమోదించటం జరిగింది. కొన్ని అంశాలు నవంబరు 26 నుంచే అమల్లోకి రాగా మిగతావి 1950, జనవరి 26 నుంచి అమల్లోకి వచ్చాయి.

ప్రవేశికలోని ఆదర్శాలు:
స్వేచ్ఛ:
ప్రజాస్వామ్య మూల స్థంబాల్లో స్వేచ్ఛ కీలకమైంది. ప్రతి పౌరుడికి ఆలోచనలో, భావ ప్రకటనలో, విశ్వాసంలో,ఆరాధనలో స్వేచ్ఛ ఉండాలి. స్వేచ్ఛ పరిమితులు, నిర్బంధాలు లేకుండా పరిపూర్ణ వ్యక్తి వికాసానికి అవసరమైన పరిస్థితులను కల్పించడం. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19లో 6 రకాల స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలను పొందుపరిచారు.
సమానత్వం:
పుట్టుకతో మానవులంతా సమానమే. అన్ని రకాల అసమానతలను, వివక్షలను రద్దు చేసి ప్రతి వ్యక్తి తనను తాను అభివృద్ధి పరచుకోవడానికి అవసరమైన అవకాశాలను కల్పించడమే సమానత్వం.
సౌభ్రాతృత్వం:
సౌభ్రాతృత్వం అంటే సోదర భావం అని అర్థం. పౌరుల మధ్య సంఘీభావం, పరస్పర సోదర భావం, గౌరవ భావం ఉండాలి. 1948, డిసెంబరు 10న ఐరాస విశ్వ మానవ హక్కుల ప్రకటనలో పేర్కొన్న సౌభ్రాతృత్వం భావన ఆధారంగా సార్వజనీన సోదర భావాన్ని పెంపొందించే ఉద్దేశంతో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ సైభ్రాతృత్వం అనే భావనను ప్రవేశికలో పొందుపరిచాలని ప్రతిపాదించారు. రాజ్యాంగంలోని 4వ భాగంలో ఉన్న ఆదేశిక సూత్రాల్లో ఆర్టికల్ 51 ప్రకారం ప్రపంచ దేశాల మధ్య సౌభ్రాతృత్వాన్ని, స్నేహ భావాన్ని పెంపొందించడానికి కృషి జరుగుతుంది.
జాతీయ ఐక్యత, సమగ్రత:
దేశంలోని ప్రజలు కలిసి ఉండటానికి, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడటానికి, జాతీయ ఐక్యత తప్పనిసరి.
సమగ్రత అనే పదాన్ని 1976ల6 42వ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ఇందిరాగాంధీ ప్రభుత్వం ప్రవేశికలో పొందుపరిచింది. సమగ్రత ప్రజల మధ్య జాతీయ భావాన్ని పెంపొందిస్తుంది.
మనదేశంలో 1970వ దశకంలో అనేక ప్రాంతాల్లో ప్రాంతీయవాడం, వేర్పాటువాదం తలెత్తాయి. వీటి ఫలితంగా సమగ్రత అనే పదాన్ని ప్రవేశికకు చేర్చారు. దీని ప్రకారం భారత సమాఖ్య నుంచి ఏ ఒక్క ప్రాంతం లేదా రాష్ట్రం విడిపోవడానిఇక వీల్లేదు. ఐక్యత, సమగ్రతల ప్రధాన లక్ష్యం వేర్పాటు వాదాన్ని ఖండించటం.

ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగమా ? కాదా?
ప్రవేశిక రాజ్యాంగంలో అంతార్భగమా? కాదా? అనే అంశంపై సుప్రీం కోర్టు వివిధ సందర్భాలలో వేర్వురుగా తీర్పునిచ్చింది.
బెరుబారికేసు:
బెరుబారి భారత్, పాకిస్థాన్ మధ్య ఉన్న ఒక ప్రాంతం. ఈ భాగాన్ని భారత్, పాక్ మధ్య మార్పిడి విషయంలో వచ్చిన విభేదాల విషయమై అప్పటి భారత రాష్ట్రపతి డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్ ఆర్టికల్ 143(1) ప్రకారం సుప్రీంకోర్టు సలహాలు కోరారు. ప్రవేశిక రాజ్యాంగంలో అంతర్భాగం కాదని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది.
కేశవానంద భారతి కసు వర్సెస్ కేరళ రాష్ట్రం 1973: